# మల్కాపూర్ గ్రామంలో పకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ ,కెవికే శాస్త్రవేత్త రవికుమార్, ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్యలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవన ఎరువుల ప్రాముఖ్యత, భూమిలో సేంద్రియ కర్బనం పెంపొందించడం, పచ్చి రొట్టె ఎరువుల ప్రాముఖ్యత మరియు, పంటల్లో అధిక దిగుబడి సాధించడానికి అన్ని రకాల మెలకువలను రైతు సోదరులకు తెలియజేశారు. డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ లు, కూరగాయ నారు సబ్సిడీపై ఉన్నాయని అలాగే ఆయిల్ పామ్ మరియు ఖర్జూర పంటల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు, తాజా మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్,ఉద్యాన శాఖ అధికారి రచన, ఏఈఓ సంతోష్ కుమార్ , గ్రామ కార్యదర్శి అరుణ,రైతులు పాల్గొన్నారు.

# పాలకులు, అధికారుల సమన్వయంతోనే గ్రామాల ప్రగతి

## చివరి సర్వసభ్య సమావేశంలో జెడ్పీటీసీలు, ఎంపీటీసీలకు సత్కారం



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: పాలకులు, అధికారుల సమన్వయంతోనే గ్రామాల ప్రగతి సాధ్యం అవుతుందని అల్లాదుర్గం ఎంపీపీ ఈర్ల అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. జూలై 4న ఎంపీటీసీలు, జెడ్పిటీసిల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ముందస్తుగా శుక్రవారం ఎంపీపీ ఈర్ల అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు ప్రజాప్రతినిధులకు సత్కారం చేశారు. అనంతరం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..గత ఐదు సంవత్సరాలలో గ్రామాల అభివృద్ధికి జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు ఎంతో కృషి చేశారని చెప్పారు. ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ సమావేశం వారందరికీ చివరి సమావేశం అయినందున.. అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పరం సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, తాహశీల్దార్ సతీష్ కుమార్, జెడ్పిటిసి సౌందర్య, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్, మండల ఉపాధ్యక్షురాలు స్వరూప, పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, ఎంపీటీసీలు దశరథ్, విట్టల్ రెడ్డి, జెమినీ భాయి, జయప్రద, సుజాత, మంజుల ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ జాగిలాలతో తనిఖీలు నిర్వహించిన చేర్యాల సిఐ శ్రీను.



చేర్యాల , మేజర్ న్యూస్ : కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బ్లాక్ స్పాట్స్ ను పోలిస్ కమీషనర్ అనురాధ ఆదేశాలమేరకు పోలిస్ జాగిలాల సహాయంతో శుక్రవారం రోజున గుర్తించడం జరిగిందని సిఐ శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కోటెక్ డాగ్స్ ద్వారా గ్రామాలలో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో మరికొన్ని బ్లాక్ స్పాట్స్ లలో త్వరలో తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు సమూలంగా నిర్మూలించే విధంగా ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని అన్నారు.అమ్మే వారిపై కొనే వారిపై ప్రత్యేకంగా నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠినంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు కలిగివున్న, రవాణా చేసిన, ఇతరులకు అమ్మిన ఎలాంటి సమాచారం డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని సింగీతం గ్రామంలో శుక్రవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ గారి జన్మదిన వేడుకలు రంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు పలువురు నాయకులు కలిసి శాలువా పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని దీవించారు ఈ యొక్క కార్యక్రమంలో పలువురు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# మద్దూర్ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సంజీవ్ కుమార్



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ తహశీల్దార్‌గా సంజీవ్ కుమార్ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతల స్వీకరించారు. మద్దూర్ తహసిల్దార్ అనంతరెడ్డి బదిలీపై అక్కన్నపేట మండల మండల తాసిల్దార్ గా వెళ్ళగా అక్కడ తహసిల్దార్ గా పనిచేస్తున్న సంజీవ్ కుమార్ మద్దూర్ తహసిల్దార్ గా బదిలీపై రావడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలపై తనవంతు కృషి చేస్తానని దానికి ప్రజా ప్రతినిధులు అధికారులు మండల ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం మద్దూరు తహసిల్దారుగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న అనంతరెడ్డిని రెవెన్యూ ఉద్యోగులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అనంతరెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో తమకు సహకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు మండల ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపిటిసి కిషన్ నాయక్‌ను సన్మానించిన గ్రామ పెద్దలు యువకులు



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచెపల్లి గ్రామంలో గ్రామ పెద్దలు యువకులు ఎంపీటీసీ కిషన్ నాయక్ పదవీకాలం ముగియడంతో అతను చేసిన సేవలను కొనియాడుతూ శుక్రవారం వారికి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి పత్తిగారి శ్రీకాంత్ పట్లోల సంగారెడ్డి తుకారం రెడ్డి కృష్ణ ప్రవీణ్ శివ బంజ నగేష్ ప్రభాకర్ సాయిలు ఈమ్మయ పెంటయ్య నవీన్ తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి
## సాహితి హాస్పిటల్ లోని స్కాన్నింగ్ రూమ్ మూసివేత







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు అని జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి అన్నారు.
శుక్రవారం నాడు హైదరాబాద్ లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనరసింహ ఆదేశానుసారం రాష్ట్రం లోని అన్నీ ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆరోగ్య సంస్థలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ 2010 ప్రకారం అనుమతి పొందాలని ఆదేశించడమైనది.సంగారెడ్డి జిల్లాలో కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా అడ్వైసరీ కమిటీ ఛైర్మన్ ఆదేశానుసారం జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం అనుమతి కొరకు ఏప్రిల్ నుండి జూన్ 15 2024 వరకు ధరకాస్తు చేసుకున్న వైద్య సంస్థల వివరములు జిల్లా కలెక్టర్ సంగారెడ్డి వెబ్ సైటు లో ఉంచడం జరిగినది. ఇట్టి సంస్థలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే సరియైన ఆధారాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయములో సంప్రదించగలరు.జిల్లాలో ఉన్న వైద్య సంస్థల పరిశీలన కొరకు 7 బృందాలను నియమించడం జరిగినది. ఇప్పటివరకు ఏవరైనా ధరకస్తూ చేసుకొని యెడల అట్టి సంస్థలపై రెండు లక్షల వరకు జరిమానా విధించవచ్చు మరియు అట్టి సంస్థలను మూసి వేయడం జరుగును కావున ధరకస్తూ చేసుకొని వారు తేదీ 05-7-2024 లోపు ధరకస్తూ చేసుకోవాలని లేని యెడల కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జి. గాయత్రి దేవి తెలియచేయడం జరిగినది.ఈ రోజు అనగా శుక్రవారం నాడు సంగారెడ్డి లోని సాహితి హాస్పిటల్ ను జిల్లా వైద్య అధికారి పరిశీలనకు వెళ్ళగా అందులో స్కాన్నింగ్ చేయుచు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకార్యాలయానికి నివేదికలను ప్రతి నెల సమర్పించనందుకు సాహితి హాస్పిటల్ లోని స్కాన్నింగ్ రూమ్ ను మూసివేయడం జరిగినది.జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు అన్నీ సరియైన రికార్డ ను నిర్వహించాలని మరియు ఆసుపత్రికి సంబందించిన అన్నీ అనుమతులు బయో మెడికల్ వేస్టర్, పొల్యూషన్, ఫైర్ సర్టిఫికెట్లనుపొంది ఉండాలని ఆసుపత్రిలో రోగులకు అర్థమయ్యే విధంగా తెలుగులో మరియు ఇంగ్లీషు లో వారి యొక్క హక్కులు మరియు బాధ్యతలను తెలియచేసే విధంగా మరియు ఆసుపత్రి వారు విధించే ధరల పట్టికను తెలుగులో మరియు ఇంగ్లీషు లో రిసెప్షన్లో ప్రదర్శించాలని లేకపోతే అట్టి ఆసుపత్రులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాము. జిల్లాలో ఎవరైనా ఆర్.యం.పి. వైద్యులు తమ పరిధిలకు మించి రోగులకు చికిత్సచేసిన యెడల వారి పై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగును.జిల్లాలో యం.బి.బి.యస్ వైద్యులు గానీ ఆయుష్ వైద్యులు గానీ డెంటల్ వైద్యులు గానీ క్లినిక్ లు నడిపిస్తే వారు అనుమతి కొరకై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో అనుమతి తీసుకొనవలసిందిగా కోరుతున్నాము.

# 11వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.శుక్రవారం సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు రోడ్లు పరిసరాలను చక్కగా తీర్చిదిద్దారు.అనంతరం ఇంటి బయట పరిసర ప్రాంతంలో చెత్తను చెత్త ట్రాక్టర్లో వేసి డంప్ యార్డుకి తరలించారు.శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ కొనసాగింది. మున్సిపాలిటీలో స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు స్థానికులు పాల్గొన్నారు.

# కాలుష్య సమస్యపై ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రాలు అందజేత

## వచ్చేనెల 1న పిసిబి రాష్ట్ర కార్యదర్శిని కలుస్తాం

అడ్వకేట్ దండే రమాకాంత్



జిన్నారం మేజర్ న్యూస్:కాలుష్య మహమ్మారిపై జరుగుతున్న పోరాటంలో మరో అడుగు ముందుకేసి కాలుష్య నియంత్రణ రాష్ట్ర, రీజినల్ స్థాయి అధికారులను కలిసి వినతి పత్రాలను అందజేసినట్లు కాజిపల్లి యువకుడు అడ్వకేట్ దండే రమాకాంత్ పేర్కొన్నారు.శుక్రవారం యాక్షన్ కమిటీ సభ్యులతో కలిసి దండే రమాకాంత్ రామచంద్రపురం పట్టణంలోని కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పాటు సనత్ నగర్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులను కలిసి సమస్యపై విన్నవించినట్లు తెలిపారు.కాగా వచ్చేనెల 1వ తేదీన కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర కార్యదర్శి అపాయింట్మెంట్ తీసుకున్నట్లు వెల్లడించారు.ఆ సమావేశంలో సుదీర్ఘంగా కాలుష్య సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తానన్నారు. కాజిపల్లి గడ్డపోతారం, కృష్ణయ్యపల్లి, గండిగూడెం గ్రామాలలో ఆరోగ్య ప్రమాణాలు రోజురోజుకు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ అత్యవసర పరిస్థితిని వివరించడానికి నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలవనున్నట్లు తెలిపారు. అదేవిధంగా టి ఎస్ ఆర్ టి సి కాజీపల్లి గ్రామానికి 231/కె ఎన్, 224కె బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని లేదా పునర్ ప్రారంభించాలని మంత్రిని కోరతామన్నారు. విద్యార్థులు మహిళలు సామాన్యులు కనీస బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు దండే రమాకాంత్ మంత్రికి వివరిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో కాజిపల్లి గడ్డపోతారం గ్రామ పెద్దలతో పాటు జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో బాలుడు మృతి

## – మరోపసికందుకు తీవ్ర గాయాలు





పటాన్ చెరు మేజర్ న్యూస్ ; గ్రామ సింహాలైన కుక్కలు చిన్న పిల్లలపై దాడులు చేస్తూ ప్రాణాలు తీస్తున్నాయి. శుక్రవారం ఒకే రోజు వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు చిన్నారులపై కుక్కలు దాడి చేయగా ఒక బాలుడు మృతి చెందగా, ఒక పసికందు తీవ్ర గాయాల పాలైంది. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్ లో విశాల్ అనే ఎనిమిదేళ్ల బాలునిపై కుక్కలు దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఇస్నాపూర్ లోని మహీదర వెంచర్ లో బీహార్ కు చెందిన విశాల్ తల్లిదండ్రులు లేబర్ క్యాంపులో ఉంటూ నివాసం ఉంటున్నారు. విశాల్ కాలకృత్యాల కోసం వెళ్లగా ఒక్క సారిగా కుక్కలు దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పటాన్ చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇదిలా ఉంటే ముత్తంగిలో స్వాతి అనే ఏడు నెలల పసికందుపై కుక్క దాడి చేసి తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారిని చికిత్స నిమిత్తం నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలతో చుట్టుపక్కల గ్రామాల్లో చర్చనీయంశమైంది. చిన్నారులు కుక్కల జోలికి వెళ్లకుండా తల్లిదండ్రులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మనుషుల పైన కుక్కల దాడిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వాటికి సంబంధించిన టీకాలను ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కలెక్టర్ ఆదేశాల మేరకు ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన

## తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ డివిజన్ కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ కార్యాలయంలో సిబ్బందితో కలిసి ధరణి పోర్టల్ పెండింగ్ అప్లికేషన్లను గత మూడు రోజుల నుంచి డివిజన్ పరిధిలోని దాదాపు 1100 పెండింగ్ అప్లికేషన్ పరిశీలించి తన సిబ్బందితోనే ధరణి పోర్టల్ లో అప్లోడ్ చేస్తున్నామని తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు



# అగ్రికల్చర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికైన భాను శ్రీ

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన బద్దిపడగ హనుమంత రెడ్డి చిన్న కూతురు భాను శ్రీ ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్రికల్చర్ ఆఫీసర్ (ఏవో) పరీక్షలలో 19వ ర్యాంకు సాధించి అగ్రికల్చర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికైంది. ఏవో ఉద్యోగం సాధించిన భాను శ్రీ ని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

